తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 182 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 07 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## పోలీసు పేరు వినిపిస్తే చాలు..

# నేరగాళ్లు భయపడేలా ఉండాలి



- ఎస్డీఆర్ఎఫ్ వాహనాలు,బోట్లు ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్‌ఎఫ్ ఏర్పాటు
- విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సహాయం కోసం ప్రత్యేక దళం
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం

**శాసనసభ / హైదరాబాద్ :** ప్రజా ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయ్యిందని,ఒత్తిడి, పైరవీలకు తావులేకుండా పోలీసుశాఖలో పదోన్నతులు, బదిలీలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పీజీలు, పీహెచ్‌డీలు చేసినవారూ కానిస్టేబుళ్లుగా వస్తున్నారని వ్యాఖ్యానించారు. సైబర్, డ్రగ్స్ పేరుతో కొత్త నేరాలు పుట్టుకొస్తున్నాయని, సైబర్‌క్రైమ్ నివారణ దిశగా యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్నాయని పేర్కొన్నారు. టీజీన్యాబ్‌కు డీజీపీ స్థాయి అధికారిని నియమించామని గుర్తుచేశారు. ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇవాళ ఎస్డీఆర్ఎఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు అంతముందు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్టీఆర్ మార్గ్ వద్ద జెండా ఊపి ఎస్డీఆర్ఎఫ్ వాహనాలు, బోట్లను ప్రారంభించారు. అనంతరం హెచ్ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్ స్టాల్‌ను సందర్శించారు.

మిగతా »»4లో

# రాచరిక ఆనవాళ్లు లేకుండా తెలంగాణ తల్లి విగ్రహం..!



4లో

- డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహం రూపులేఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చాలా జాగ్రత్తలు

**శాసనసభ / హైదరాబాద్ :** డిసెంబర్ 9న రాష్ట్ర సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.మొదటగా విగ్రహ ఆవిష్కరణను సోనియా గాంధీతో చేయించాలనుకున్నా రు.అయితే ఆమె అనారోగ్యం కారణంగా రాలేకపో తున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని హైదరాబాద్ శివారులోని పెద్ద అంబర్‌పేట వద్ద చేయించారు. ఆకు పచ్చచీరలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు.

## కేసీఆర్,కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే

# వెళ్లి ఆహ్వానిస్తాం



మిగతా »»4లో

- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడి
- సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్న మంత్రి
- ఈ విగ్రహావిష్కరణకు విపక్ష నేతలు రావాలని విజ్ఞప్తి

## ఈ నెల 8వ తేదీన పార్టీ ఎమ్మెల్యేలు,

# ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం



మిగతా »»4లో

- ఈ నెల 8న మధ్యాహ్నం 1 గంటలకు సమావేశం
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్
- సమావేశం ఉంటుందని వెల్లడించిన కేటీఆర్

**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవు తారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది.ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

## రేవంత్ రెడ్డి హెూదా,స్థాయిని మరిచి

# చిల్లర మాటలు మాట్లాడుతున్నారు

- కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్షలు జరగాలన్న వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరిక
- తెలంగాణ ప్రభుత్వం మోసపూరిత హామీలతో దగా చేస్తోందని విమర్శ
- ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలూ ప్రశ్నిస్తున్నాయన్న బీజేపీ ఎంపీ



**శాసనసభ / హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు.

మిగతా »»4లో

## హరీష్ రావు,కవిత

# హౌస్ అరెస్ట్..!!



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి మధ్య విభేదాలు పతాక స్థాయికి చేరుకున్నాయి.బీఆర్ఎస్‌లో కీలక నేతలందరూ హౌస్ అరెస్ట్‌లో ఉన్నారు. ఆయా నేతల ఇంటి ముందు పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. దీనితో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హుజూరాబాద్ శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్‌కు నిరసనగా నేడు ఆ పార్టీ నేతలు భారీ ఆందోళన నిర్వహించ తలపెట్టిన విషయం తెలిసిందే. ట్యాంక్‌బండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం, నెక్లెస్ రోడ్ వద్ద నిరసన ప్రదర్శనలకు దిగాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలిరావాలంటూ పిలుపునిచ్చింది. ఈ ఉదయం వాళ్లంతా ర్యాలీగా ట్యాంక్ బండ్‌కు తరలి వెళ్లాలంటూ నిర్ణయించిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు.

మిగతా »»4లో

# అడ్డగోలుగా మాట్లాడటమే

## భారాస నేతలు పనిగా పెట్టుకున్నారు

**శాసనసభ / హైదరాబాద్ :** పదేళ్ల భారాస పాలనలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు."భారాస రూ.7 లక్షల కోట్ల అప్పు చేసింది. మా ప్రభుత్వం వచ్చాక రూ.52 వేల కోట్ల అప్పు చేశాం. చేసిన అప్పులను తిరిగి బ్యాంకులకే కట్టే పరిస్థితికి తెచ్చారు. అప్పులకు అదనపు ఆదాయం కలిపి బ్యాంకులకు కట్టే పరిస్థితి వచ్చింది. సంక్షేమ పథకాలకు రూ.61వేల కోట్లు వెచ్చిం




చాం.రైతు భరోసా,రుణమాఫీ,చేయూత, ఆరోగ్య శ్రీ పథకాలకు నిధులు కేటాయించాం. ప్రతి రోజు అడ్డగోలుగా మాట్లాడటమే భారాస నేతలు పనిగా పెట్టుకున్నారు.

మిగతా »»4లో

## ఓట్లు, సీట్లు కారణంగానే

# పలు రాష్ట్రాలు అభివృద్ధి చెందలేదు

**ఢిల్లీ / శాసనసభ :** ఓట్లు, సీట్లు కారణంగానే తూర్పు, ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందలేదని ప్రధాని మోడీ విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని అష్టలక్ష్మి మహెూత్సవ్ కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగించారు.ఈశాన్య ప్రాంతం గొప్ప సంస్కృతి, చైతన్యవంతమైన వ్యక్తులతో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే అపారమైన సామర్థ్యంతో ఉందన్నారు. గత ప్రభుత్వాలు చాలా కాలంగా ఓట్ల సంఖ్యతో అభివృద్ధిని ఎలా తూకం వేశాయో చూశామన్నారు.



మిగతా »»4లో

# కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది

## బీఆర్ఎస్ నేతలను కాదు..అంబేద్కర్‌ని

**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నా మని చెప్పారు.

మిగతా »»4లో



# రేవంత్..ఇది నీ నిరంకుశ,

## నియంతృత్వ పాలనకు నిలువుటద్దం..

## అరెస్టులు,నిర్బంధాలపై హరీశ్‌రావు ఫైర్

**శాసనసభ / హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకు లు,కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు లు, నిర్బంధాలు చేయడాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు..రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ,



# అంగడిపేట గ్రామ ముద్దుబిడ్డ కి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ ఉద్యోగం



**చండూర్ డిసెంబర్ 6 (శాసనసభ న్యూస్) :** టీజీపీఎస్సీ ఫలితాలలో చండూర్ అంగడిపేట గ్రామానికి చెందిన డా.ఇదికూడ బ్రహ్మాచారి, అమృతమ్మల కుమారుడు ఐ. చిదానందం జనరల్ జే.యల్ (గెజిటెడ్ )తెలుగు సబ్జెక్టు లో ఎంపికయ్యారు. వీరు గతము లో టి యస్ సెట్, యుజిసి నెట్, జే.ఆర్.ఎఫ్ లు సాధించి " పెన్నా శివ రామ కృష్ణ జీవితం – సమగ్ర అధ్యయనం " అనే అంశము పై ఉస్మానియా యూనిర్సిటీలో పి.హెచ్.డి పూర్తి చేశారు. ఇది వీరికి నాలుగవ ప్రభుత్వ ఉద్యోగం. వీరు 2018 లో బిసి సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల నాగార్జున సాగర్ లో టి.జి.టి.గా, 2019 లో రంగారెడ్డి జిల్లాలో తెలుగు భాషోపాధ్యాయునిగా ఎంపికయ్యాడు. 2024 లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు.కవి గా, రచయిత గా వందలాది రచనలు చేసిన వీరు సహస్ర కవిమిత్ర, తెలుగు వెలుగు ఫౌండేషన్ ఉగాది పురస్కారం, విశ్వకర్మ విభూషణ్ పురస్కారం, రంగారెడ్డి జిల్లా మంచాల మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, విశ్వ కర్మ సాహితీ సేవ పురస్కారం వంటి పురస్కారాలను పొందారు. కవితా రచన,పుస్తక పఠనం వీరి అభిరుచులు. వీరు సాహిత్య సేవను చేస్తూ,విద్యార్థులలో సాహిత్య అభిలాషను పెంపొందించే దిశగా తమ వంతు కృషిని చేస్తున్నారు.ప్రస్తుతము రంగారెడ్డి జిల్లా చౌదరి గూడ మండలం తుమ్మలపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా తనను ప్రోత్సాహించిన గురువులు మద్దోజు సుధీర్ బాబు,డోకుపర్తి మనోహర్,వెల్దండ నిత్యానంద రావు లకు, స్నేహితులకు, అంగడిపేట గ్రామస్తులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.

# చండూర్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**చండూర్ డిసెంబర్ 6 (శాసనసభ న్యూస్) :** శుక్రవారం రోజు చండూరు స్థానిక మండల వనరుల కేంద్రం (ఎమ్ ఆర్ సి) దగ్గర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు చండూర్ మండల విద్యాధికారి కి రిలే, సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా రిలే నిరాహార దీక్ష మొదటి రోజు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా చండూరు మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటి పిసిసి అధ్యక్ష హెూదాలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, అది తక్షణం వీలుకాని పక్షంలో వెంటనేపే స్కేల్ అమలు చేస్తామని, అప్పటి మా హనుమకొండ దీక్ష శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.మరి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీ కూడా నెరవేరలేదని వెంటనే మాకు మీరు ఇచ్చిన హామీని నెరవేర్చాలని,దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామ ని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోనీ విద్యాశాఖలో పనిచేస్తున్నటువంటి ఎంఆర్సి స్టాఫ్, రవికుమార్ కోర్డినేటర్, నాగభూషణ చారి డాటా ఎంట్రీ ఆపరేటర్, సాయిలు మెసెంజర్ సిఆర్పిలు, సైదులు,మహేష్, స్వామి,ఐఆర్పిలు,పిటిఐలు మంగతా యమ్మ, జ్యోతి, వరలక్ష్మి కేజీబీవీ ఉద్యోగులు అరుణ పిజిసిఆర్టి, జెనిత పిజిసిఆర్టి, ఉమాదేవి పిజిసిఆర్టి పాల్గొనడం జరిగింది.

## వైభవంగా ప్రవళిక..సాయి కుమార్‌ల వివాహము

# ఆశీర్వదించిన బొక్క అభిషేక్



**యాచారం శాసనసభ న్యూస్ (డిసెంబర్ 06) :** బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ – నాగమణి ల దంపతులకు చెందిన ప్రవళిక.. సాయికుమార్ ల యాచారం మండల పరిధిలో చౌదర్పల్లి గేటు వద్ద ఫంక్షన్ హాలులో వైభవంగా వివాహం జరిగింది. శుక్రవారం అనంతరం... నూతన అవధూవరులను బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, ఎమ్మెల్యే కుమారుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బిజెపి నాయకులు కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,బంధువులు,స్నేహితులు,పెద్ద ఎత్తున వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# నిరుద్యోగి రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన "నిరుద్యోగి రెస్టారెంట్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,నిరుద్యోగి రెస్టారెంట్ ను ప్రారంభించి, యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేను రెస్టారెంట్ యజమానులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, చింతపల్లి మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజి ఎంపీటీసీలు కాసారపు శ్రీనివాస్,ఎలిమినెటీ నర్సింహ్మా, మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్, చెట్టుపల్లి రాములు,చింతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు రవికుమార్,చెన్నపాక నరేష్ (సీ ఎన్ ఆర్ ),మునుకుంట్ల శేఖర్ , గార్లపాటి వెంకటయ్య, మెండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## ఆయన సేవలో మరువలేనివి

## భారత రాజ్యాంగ నిర్మాత,తొలి న్యాయమూర్తి



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 06) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహాని కి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి ఆయన సేవలు మరువలేవని కొనియాడారు. ఆయన తొలి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశాడు.రాజకీయ,సంఘసంస్కర్త,ఆర్థిక,సామాజిక స్థితిగతుల ను అధ్యయనం చేసిన వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండి,హబీబ్ ద్దున్,కొత్తపల్లి గ్రామ కార్యదర్శి బొల్లంపల్లి ఆంజనేయులు, కందుకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి ఘనంగా నిహాళులు ఆర్పించిన రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు అల్వాల్ వెంకట రెడ్డి, కౌన్సిలర్ ఆకుల యాదగిరి, మాజీ జడ్పిటీసి రమేష్ గౌడ్, బిఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగ నాయకులు జెర్కొని రాజు, బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్ కుమార్,బుగ్గరాములు, మంచాల మాజీ ఎంపిటిసి చీరాల రమేష్, కొంద్రు ప్రవీణ్,కర్ణాకర్,దయాచారి, చిన్నా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టుల

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలి

## హరీష్ రావు,కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 06) :** మాజీమంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యల పైన నిలదీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యంగా అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమని యాచారం మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య అన్నారు. శుక్రవారం. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ట్యాంక్ బండ్ నిరసన తెలుపడానికి వెళుతున్న నాయకులను ముందస్తు అరెస్టు చేయడం యాచారం పోలీసులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు సంవత్సరమైన రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వలేదని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రతిపక్ష పార్టీలను అరెస్టులు చేయడం, మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజ్ మహమ్మద్, సయ్యద్ జాని, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్,పోలే జంగయ్య,చిన్నోళ్ల శివ,మహేష్,మస్కు హరికృష్ణ, మహమ్మద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టులో గ్రామపంచాయతీకి సంబంధంలేని పేర్లను తొలగించాలి

## రెడ్డి,రావుల ఓటర్ లిస్టులో పేర్లు వెంటనే తొలగించాలి

## అధికారులపై చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్

## మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 06) :** యాచారం మండల పరిధిలోని తక్కళ్ళపల్లి తండ లో గ్రామ పంచాయతీకి సంబంధం లేకుండా ఓటర్ లిస్టులో కొంతమంది పేర్లు నమోదు చేశారని, అక్రమ పేర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని మాజీ సర్పంచ్ జగదీష్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... తక్కళ్ళపల్లి గ్రామపంచాయతీకి సంబంధం లేకుండా ఓటర్ లిస్టులో రెడ్డిలు, రావులు పేర్లు వచ్చాయని అన్నారు. గతంలో ఈ అక్రమ పేర్లను తొలగించాలని ఎంపీడీవో, తాసిల్దారులకు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. తండాలో దాదాపు అన్ని ఎస్టి కుటుంబాలే ఉన్నాయని తెలిపారు. కొంతమంది గ్రామపంచాయతీకి సంబంధం లేకున్నా తమ పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయించుకున్నారని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు తక్కళ్ళపల్లి తండా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టులో అక్రమంగా పేర్లు నమోదు చేసుకున్న వారిని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై పై అధికారులు స్పందించకుంటే ఆందోళనకు దిగుతామని మాజీ సర్పంచ్ హెచ్చరించారు.

# విక్రం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** చెట్టిమళ్ళ వెంకయ్య – వెంకటమ్మ కుమారుడు విక్రం అకస్మిక మరణం కుటుంబా నికి తీరని వేదన, అనీ ఘడియ గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు, ఉజ్జిని రఘు రామ్ రావు, గుండెబోయిన శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీటీసీ కంబాలపల్లి స్వాతి గిరి , అన్నారు. నాడు మరణించిన విక్రం కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాగమళ్ళ యాదగిరి, అదిరాల కృష్ణయ్య ,గుండెబోయిన సైదులు ,తుళ్ళ రమేష్ , కంబాలపల్లి సైదులు , కంబాలపల్లి జంగయ్య , నారిమల్ల యాదయ్య , షేక్ ముబీన్,కంబాలపల్లి శేఖర్, ఉడుత మారయ్య,ఈద క్రిష్టపరి, కంబాలపల్లి సోని,నర్సింహ్మా, చెట్టిమళ్ళ యేసు, ఆనంద్,నాగార్జున, నారిమల్ల ప్రకాష్, విక్రమ్ ఆత్మకు శాంతి కలగాలని కోరున్నారు.

# మంత్రివర్గ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

## వడ్డెర కులాన్ని ఎస్టి కులంలో చేర్చాలని డిమాండ్



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 06) :** తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర సంఘానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. శుక్రవారం వడ్డెర సంఘం రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు వరికుప్పల శ్రీశైలం, నరసింహ, వరికుప్పల సుధాకర్, ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెర సంఘం గత 44 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాడుతున్నామని ఎమ్మెల్యేకు తెలియజేశారు. రాబోయే అసెంబ్లీలో వడ్డెర సంఘం కోసం ప్రస్తావించాలని ఎమ్మెల్యేతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరారు. వడ్డెరలు వృత్తి రీత్యా పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా వెంటనే చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాచారం మండల అధ్యక్షుడు గండికోట వెంకటేష్,కందుకూరు మండల అధ్యక్షుడు నరసింహ, అబ్దుల్లాపూర్మెట్ అధ్యక్షుడు సురేష్ స్వామి, గండికోట సత్యం, గండికోట చంద్రయ్య, వరికుప్పల శ్రీనివాస్, గండికోట వెంకటేష్, గండికోట శ్రీరామ్, వరికుప్పల సాయి, శ్రీను, వెంకటేష్, నరసింహ, ఎల్లయ్య, చంద్రయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

## పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 06) :** యాచారం మండల పరిధిలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన యాచారం మండల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన గుర్నాథ్ రెడ్డి ని, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి మైపాల్ ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్నాథ్ రెడ్డి కి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు . పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న వారికి తగిన గుర్తింపును ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొందరి వాడు కాదు అందరి వాడు అంబేద్కర్.

## ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం పాటుపడాలి.

## బీజేవైఎం కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్.

**చింతపల్లి, శాసనసభ న్యూస్ డిసెంబర్ 6 :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతిని నెల్వలపల్లి గ్రామంలో మాల మహానాడు చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు యాదవ్ హాజరై మాట్లాడుతూ ప్రపంచానికి అంబేద్కర్ ఒక దిక్సూచిగా వున్నారని, అలాంటిది మన దేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో మన యువత ఎక్కడ పోతుంది అనేది అందరూ గమనించాలన్నారు. జై భీం అనే పదాన్ని మాటలతో కాకుండా చేతల్లో అందరూ పదిమందికి ఆదర్శంగా వుండాలని, అన్ని



రంగాల్లో బడుగు బలహీన వర్గాలు ఎదిగేలా రాజ్యాంగాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ గాదరి జంగయ్య, రాష్ట్ర నాయకులు నల్లవెల్లి సంజీవ, కో కన్వీనర్ గంటల ఆంజనేయులు, గార్లపాటి మల్లయ్య, భూతం మల్లేష్, గార్లపాటి కృష్ణయ్య, అవుల సురేష్, గార్లపాటి పెద్దిరాములు, శిరమోని పెద్దయ్య, నారిమల్ల ప్రకాష్, గొడ్డటి రాజు, గజ్జల శ్రీను, గోరటి సాలయ్య, కోన వెంకట, పెంటమల జంగయ్య, గోరటి రాజు, పెంటమల శీను తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** భారత స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి సేవలు కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యదగిరి,కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా,కోశాధికారి కొండల్ యాదవ్, గోవిందు రవి, మాజీ ఎంపీటీసీలు కాసారపు శ్రీనివాసులు, నర్సింహా,చెట్టుపల్లి రాములు,గార్లపాటి వెంకటయ్య, అరెకంటి జగన్, ఎల్లంకి కిషన్,చెట్టిమల్ల చిరంజీవి తందితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు



**చండూర్ డిసెంబర్ 6 (శాసనసభ న్యూస్):** మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగొని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి యువ, మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గుడికే స్వామి, పోలే వెంకటేశ్వర్లు, బడుగు భవన ఋషి, తదితరులు పాల్గొన్నారు



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ లో కానిస్టేబుల్ నాగమణి హత్య కులంకార హత్య అని, న్యాయపోరాట సంఘీభావ ర్యాలీ నిర్వహించిన కుల వివక్షత పోరాట సమితి అధ్యక్షులు బి సామిల్, మద్దతుగా నిలిచిన ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు, పలువురు న్యాయవాదులు.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచన మేరకు శు క్రవారం నాడు మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఎర్పుల కృష్ణ కు గత కొద్ది రోజుల క్రితం గొంతు ఆపరేషన్ అయినందున టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి గళ్ళ మహిపాల్ ఆర్థిక సహాయం చేసారు. ఈయొక్క ఆర్థిక సహాయాన్ని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.

## జుబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన కేశవ ప్రసాద్ మౌర్య



**శాసనసభ /హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు అలహాబాద్‌లో మహాకుంభమేళా జరగనుంది.ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే కుంభమేళా సందర్భంగా పవిత్ర నదుల్లో స్నానం చేయడం మంచిదని భక్తులు భావిస్తారు.ఈ క్రమంలో హైదరాబాద్ వచ్చిన యూపీ ఉప ముఖ్యమంత్రి... తెలంగాణ సీఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ మహాకుంభమేళాకు ఆహ్వానించారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి పన్నెండేళ్లకోసారి మాఘమాసంలోని అమావాస్య రోజున బృహస్పతి మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు కుంభమేళా జరుపుకుంటారు.

# ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

**- ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీపీఐ(ఎం) మూడో మహాసభలు ప్రారంభం.**
**- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెల్.**



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.యాదయ్య పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీపీఐ(ఎం) మూడో మహాసభలు పాషా నరహరి స్మారక కేంద్రంలో 5 వ తేదీన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారం చేపట్టిన తర్వాత రైతు భరోసాకు ఎగనామం పెట్టిందన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయడం లేదని విమర్శించారు. రైతు భరోసా మూడు దఫాలుగా వేయడం లేదన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రతి మహిళకూ రూ.2500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆసరా పింఛన్ డబ్బులు పెంచి ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వడం లేదన్నారు. రేషన్ కార్డులు జారీ చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. బి సామెల్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శిగా ఎల్లేష్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శిగా పిహెచ్ మరోసారి ఎన్నికయ్యారు. 9 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మున్సిపల్ కమిటీ సభ్యులుగా వీరేశం, బి. యాదగిరి, పురుషోత్తం, ముసిలయ్య, శంకర్, స్వప్న, షాపివున్నిసా,బిక్షపతి ని ఎన్నుకొన్నారు.

## నెర్మటలో వింత పెద్దమనుషులు వీరితోనే ఊరి సమస్యలు

**నాలుగు దొతులు ఆరు పాయింట్లు.**
**ఈ పెద్ద మనుషులకు సమస్యని పెంచుడు తెలుసు తుంచుడు తెలువదు. ఎవరైనా పంచాయతీ తెంచితే ఇంత దబ్బున పరిష్కరిస్తే మెమెట్ల బతకాలి అంటారు.**



**చండూర్ డిసెంబర్ 6 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలంలోని నెర్మట గ్రామానికి చెందిన కొంత మంది ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయిని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ, తమ సమస్యలు ఎవరితో చెప్పుకుందామన్న వెళ్లిన కొద్దీ గంటలలోనే వారిణికుడా భయభ్రాంతులకు గురి చేస్తూ తమవైపు తిప్పుకుని వారు కుడా తమ సమస్యను వినడానికి చేస్తూ అలాగే ఉంచి ఈసమస్యను మేమే పరిష్కరించాలి గాని మీరు ఎవరు అని ఇబ్బందులకు గురి చేస్తూ కొంతకాలంగా సమస్యలు సృష్టించే పెద్దమనుషులు చెలామణి అవుతున్నారు. అలాగే గత కొంతకాలంగా చదువుల నిమిత్తం గ్రూప్స్,ఉన్నత విద్యా హైదరాబాదులో చదువుతున్న విద్యార్థులను కూడా గ్రామ సమస్యలు ఇరికించి వారి పేర్లను పెట్టి కేసులను ఇరికించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.అలాగే మహిళలను కుడా చేయని తప్పులకు వారిని బాద్యులను చేస్తూ పోలీస్ స్టేషన్ పిటిషన్ లో పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తూ తమ పంతం నెగ్గించు కుంటారు. ఇది అన్యాయమని ప్రశ్నిస్తే భూమి తగాదాలు, హద్దు రాళ్లను పికటం, బాట సమస్యలు సృష్టించటం,నీరు పోకుండా ఆపడం వంటివి సృష్టిస్తారు. భూతగాదాలలో రాజీ పడిన కేసులు లోక్ అదాలత్ కోర్టు కేసులను కూడ కాంప్రమైజ్ కాకుండా చేసి మొదటికి తెస్తారు. వీరు చేసే ఆగడాలను చూసి గ్రామ ప్రజలు అవ్వాక్కు అయ్యే సంఘటన తమ గ్రామానికి చెందుతుందని భయభ్రాంతులకు గురవుతున్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మునుగనూర్, తొర్రూరు లో డా. బి ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్త గా, రాజకీయ నేతగా , సంఘ సంస్కర్తగా భారత దేశానికి ఎన్నో సేవలను అందించారని ప్రజలకు మత స్వేచ్ఛ, అంటరాని తనం నిర్మూలన తోపాటు వ్యక్తిగత స్వేచ్ఛా పౌర స్వేచ్ఛ, మహిళలకు విస్తృతమైన ఆర్థిక మరియు సామాజిక హక్కుల కోసం వాదించిన వారిలో అంబేద్కర్ అందరికి స్ఫూర్తి అని అన్నారు. అంబేద్కర్ భావితరాలకు కూడా ఒక గొప్ప స్ఫూర్తి దాయకుడని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు ఉండాలని ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, తుర్కయాంజల్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్మన్ గుండ్ల పల్లి హరిత దన్ రాజ్ గౌడ్, పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్, కౌన్సిలర్ లు ప్రజా ప్రతినిధులు , అధికారులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి చౌరస్తాలో అంబేద్కర్ కు ఘనమైన నివాళి



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** రాజ్యంగ రక్షణతోనే అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని మాల మహానాడు మండల అధ్యక్షులు గాదరి జంగయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరు కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ అన్నారు.శుక్రవారం చింతపల్లి చౌరస్తాలో,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనతరం పలువురు మాట్లాడుతూ భారత దేశంలో మనుధర్మ శాస్త్రం మరియు భారత రాజ్యాంగం అన్నట్లుగా పోరాటాలు జరుగుతున్నాయన్నారు. కొందరు మతాన్ని అడ్డు పెట్టుకొని రాజ్యంగం ను చట్ట బద్దంగా రద్దు చేసి అనాగారిక సమాజాన్ని పునర్నిర్మాణం చేయడానికి రాజ్యాంగమునే వాడుకుంటున్నారని వారు ఆరోపించారు..రాజ్యాంగం అమలుకు ముందు బీసీ, ఎస్సీ,ఎస్టీ మత మైనారిటీలు అన్ని కులాల్లోని మహిళల కు చదువు,ఓటు,ఉద్యోగాలు, వ్యాపారాలు, రాజకీయాల్లో ఇలా అనేక విషయాల్లో ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరికి హక్కులు, అవకాశాలు, అధికారాలు,ఆత్మ గౌరవం ఉండాలని రాజ్యాంగాన్ని నిర్మించారు.తన సర్వం త్యాగం చేసి రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటంను,రాజ్యాంగ పరిరక్షణ చేయాలని కోరారు. నిత్యం రాజ్యాంగము,డాక్టర్ అంబేద్కర్ గురించి నిరంతరం ప్రజలకూ తెలిపి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలనీ అప్పుడే డా:అంబేద్కర్ కు నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి నరసింహ్మా, నల్లవెల్లి సంజీవ,నల్లవెల్లి సదానందం,ఊరే భాస్కర్, చెన్నయ్య (అడ్వకేట్),చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 6 :** భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు అంబేద్కర్ చౌరస్తాలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం, శాసనసభ నియోజకవర్గ డిసెంబర్ 6 :** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో శుక్రవారం నాడు ఉప్పరిగూడ గ్రామానికి చెందిన రామిడి ప్రమీల, ఎన్నో బాల్ రెడ్డి కి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితర పార్టీ శ్రేణుల సమక్షంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది.

## మంత్రి హామీతో రేపటి నుండి జరపతలపెట్టిన ఆటో కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ



**శాసనసభ / హైదరాబాద్ :** రేపటి నుండి జరిగే ఆటో కార్మికుల సమ్మెను మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీతో తాత్కాలికంగా విరమణ చేస్తున్నట్లు ఆటో యూనియన్ జెఎసి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో ఈ రోజు హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ జెఎసి వారు సాంబశివరావును కలిసి వారు పలు డిమాండ్లను ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలి వారు కోరారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 10వ తేదీ లోపు ఆటో యూనియన్‌లతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సాంబశివరావు తెలిపారు.ఈ చర్చలలో ప్రజాప్రతినిధులుగా కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ కోదండరామ్ పాల్గొంటారని, ఆటో యూనియన్ జెఎసి నుండి ఆటో యూనియన్ సంఘాల నాయకులు పాల్గొని సామరస్యపూరిత వాతావరంలో చర్చలు జరుపుకొంటామని కూనంనేని సాంబశివరావు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆటో యూనియన్‌ల సమస్యలు అనేకం వున్నా వాటిలో కొన్నింటికైన పరిష్కారం లభిస్తున్నదని వారు ఆశభావం వ్యక్తం చేశారు. అవసరమైతే సమస్యల పరిష్కారానికి అవసరమైతే ముఖ్యమంత్రి దగ్గరికి కూడా వెళ్ళి చర్చలు జరుపుతామని సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆటో కార్మికులు మహాలక్ష్మి పథకాన్ని తీసివేయాలని కోరడం లేదని, కాని వారికి సంవత్సరానికి రూ. 15000 ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, వారి సంక్షేమార్థం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తదితర హామీలను పూర్తి చేయాలని సాంబశివరావు తెలిపారు.

## ఫోన్‌ట్యాపింగ్ దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు



**శాసనసభ / హైదరాబాద్ :** ఫోన్‌ట్యాపింగ్ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని, ఈ దశలో ఏ-2గా ఉన్న దుగ్యాల ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావుకు బెయిల్ ఇవ్వరాదని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును కోరింది.తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ప్రణీత్‌రావు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు వినిపిస్తూ ఈ విజ్ఞప్తి చేసింది. శుక్రవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రణీత్‌రావు తరఫున న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు వాదిస్తూ.. దర్యాప్తు పూర్తయిందంటూ పోలీసులు దిగువ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారని, ఇప్పుడేమో పూర్తికాలేదని అంటున్నారని తెలిపారు. ఒక్కసారి ఛార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత దర్యాప్తు అధికారి దానికి కట్టుబడి ఉండాలని చెప్పారు.పోలీసులు ఊగిసలాట ధోరణి ప్రదర్శిస్తున్నందున బెయిల్ ఇవ్వాలని కోరారు. హోంశాఖ తరఫు న్యాయవాది మహేశ్‌రాజే వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు, ఆరో నిందితుడు శ్రవణ్‌రావు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి పాత్ర ఏంటో ఇంకా దర్యాప్తు జరగాల్సి ఉందని తెలిపారు. పట్టుబడిన నిందితుల పాత్ర వరకు ఛార్జిషీట్ దాఖలు చేశామని పేర్కొన్నారు. అందువల్ల దర్యాప్తు ముగియలేదని, ఈ కారణంగా బెయిల్ ఇవ్వకూడదని తెలిపారు. బెయుల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈనెల 23కు ధర్మాసనం వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసులో ఏ-5గా రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్‌లో వాదనలు ముగియడంతో జస్టిస్ సుజన ధర్మాసనం తీర్పు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
శాసనసభ
శనివారం 07 డిసెంబర్ - 2024

# ప్రజలు సంతోషంగా ఉన్నందునే ప్రభుత్వం పండగ నిర్వహిస్తోంది




**శాసనసభ / హైదరాబాద్ :** టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందరి ఆనందానికి కారణమవుతోందని పేర్కొన్నారు."ప్రజలు సంతోషంగా ఉన్నందునే ప్రభుత్వం పండగ నిర్వహిస్తోంది. ఈ ప్రజాపాలన పండగలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము," అని అన్నారు. మహేష్ గౌడ్ ప్రకటన ప్రకారం, గత పదేళ్లలో బీఆర్ఎస్ కేవలం 50 వేల ఉద్యోగాలను అందించగలిగితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఏడాది కాలంలో 50 వేలకుపైగా ఉద్యోగాలను కల్పించిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని ప్రజలు ఇంకా గుర్తుంచుకున్నారన్నారు. విద్యార్థుల కోసం మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచి, ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు."ఫామ్ హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రజాపాలన మీద ఎంత మాత్రం ప్రేమ లేదని" మహేష్ గౌడ్ విమర్శించారు. డిసెంబర్ 9న జరగబోయే ప్రజాపాలన వారోత్సవాలకు, తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని సీఎం కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. కేటీఆర్ అహంకార ధోరణి బయటపడిందని, ఆయన చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్ ఇస్తుందని మహేష్ గౌడ్ తెలిపారు. "తెలంగాణ విగ్రహం లేదా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఉంచే విషయంలో వారి అసలైన అభిప్రాయాలను ప్రజలకు తెలియజేయాలి. మేము అధికారంలోకి వచ్చాక తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా విగ్రహాలను పునస్థాపించుతాం" అని అన్నారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ, "ప్రజాధనాన్ని కాజేసిన మీలాంటి వారిని ప్రజలు తిరిగి ఎలా నమ్ముతారో చెప్పండి," అని ప్రశ్నించారు.మహేష్ గౌడ్ గాంధీ కుటుంబం త్యాగాలను గుర్తు చేస్తూ, కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించారు. "గాంధీ కుటుంబం దేశానికి సర్వసంపదను త్యాగం చేసింది. కానీ కేసీఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సంపదను దోచుకుంది," అని అన్నారు. కేసీఆర్ కుటుంబం భూములు, నిధులు దోచుకుని, ప్రజల హక్కులను హరించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ నిర్బంధ పాలనపై విమర్శలు చేస్తూ, ధర్నాచౌక్‌ను ఎత్తివేసి, ప్రతిపక్ష నాయకుల స్వేచ్ఛను హరించారని మహేష్ గౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్వేచ్ఛను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతల అరెస్టు డ్రామాలు ప్రజలను తప్పుదారి పట్టించడానికి మాత్రమేనని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకుంటే చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.హరీశ్ రావుపై కేసులు నమోదవడం బీఆర్ఎస్ దోపిడీకి ప్రత్యక్ష సాక్ష్యం అని మహేష్ గౌడ్ అన్నారు. "మీ పదేళ్ల నిరంకుశ పాలనకు ప్రజలు ఈసారి ముగింపు పలుకుతారు. బీఆర్ఎస్ నాయకులు పగడికలలు మానుకొని వాస్తవాలను అంగీకరించాలి," అని సూచించారు. మహేష్ గౌడ్ తమ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దృఢంగా నిలుస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలనను మరింత బలపరుస్తుందని అన్నారు.

# ఆటోల బంద్ విరమణ.. వెనక్కి తగ్గిన జేఏసీ




**శాసనసభ / హైదరాబాద్ :** తమ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఆటో కార్మికులు శనివారం నిర్వహించతలపెట్టిన ఆటోల బంద్‌ను తాత్కలికంగా విరమిస్తున్నట్లు జేఏసీ ప్రకటించింది.ప్రజాపాలన విజయోత్సవాలు ముగిసిన వెంటనే ఆటో డ్రైవర్ సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యలు పరిష్కారిస్తామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ కన్వీనర్ వెంకటేశం తెలిపారు.బంద్‌ను విజయవంతం చేయడం కోసం ఏఐటీయూసీ కార్యాలయంలో సమావేశమైన ఆటో సంఘాల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం రాత్రి సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్‌లో మాట్లాడారని తెలిపారు. ఈ నెల 10,11 తేదీల్లో కార్మికులతో చర్చలు జరుపుతామని, బంద్‌ను వాయిదా వేసుకోవాలని కోరారని చెప్పారు.

## రాచరిక ఆనవాళ్లు లేకుండా తెలంగాణ తల్లి విగ్రహం..!

తెలంగాణ తల్లి విగ్రహం రూపులేఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చాలా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. ఆయన అన్నట్లుగానే కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిద్ధం చేయించారు. ఇందుకు సంబంధించి నమూనా కూడా విడుదల చేశారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అందురూ పాల్గొనాలని ప్రభుత్వం కోరింది. ఈ కార్యక్రమానికి ప్రతి పక్షాలకు కూడా ఆహ్వానం పంపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా.. మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ను ఆహ్వానిస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పక్షాన హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా ఆహ్వాన పత్రికలు అందించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం అపాయింట్ మెంట్ కోరుతున్నట్లు వివరించారు. వారు సమయమిచ్చిన మేరకు వారి వద్దకు వెళ్లి ఆహ్వాన పత్రికలు అందిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపం మార్చొద్దని కేటీఆర్ కోరారు. అయితే తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరిక ఆనవాళ్లు లేకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిసింది.అయితే 2009 డిసెంబర్ 9న అప్పటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటన చేసింది. అంతేకాకుండా ఆ రోజు సోనియా గాంధీ పుట్టిన రోజు. అందుకే డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

# శ్రీకృష్ణ టెంపుల్‌కు రికార్డ్ విరాళాలు.. కేజీ గోల్డ్, రూ.23 కోట్ల నగదు

**శాసనసభ / హైదరాబాద్ :** రాజస్థాన్‌లోని ఓ ప్రముఖ శ్రీకృష్ణుడి ఆలయానికి భారీ స్థాయిలో విరాళాలు వచ్చాయి. ఆలయ అధికారులే షాక్ అయ్యేలా విరాళాలు రావడం చూసి ఆశ్చర్యపోతున్నారు. ఆలయంలో రెండు నెలల తర్వాత అధికారులు హుండీ లెక్కింపు చేపట్టగా కిలో బంగారు బిస్కెట్లు, రూ.23 కోట్లకు పైగా నగదు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో కృష్ణ భగవానుడికి అంకితం చేయబడిన ప్రఖ్యాత ఆలయం ఇది. తమ కోర్కెలు నెరవేరుతాయన్న ఆశతో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అయితే వచ్చిన భక్తులు విలువైన కానుకలు సమర్పిస్తుంటారు. అయితే ఈసారి ఎన్నడూ లేనంతగా అపూర్వమైన కానుకలురావడం చూసి అధికారులు ఆశ్చర్యపోయారు. రెండు నెలల తర్వాత హుండీ లెక్కించగా.. కిలో బంగారు బిస్కెట్లు, వెండి కళాఖండాలు, వెండి పిస్టల్, వెండి తాళం-కీ, వేణువులు వంటి ప్రత్యేకమైన వస్తువులు, రూ.23 కోట్ల నగదు విరాళంగా వచ్చాయి. ఆలయం ప్రారంభం తర్వాత ఇంత మొత్తంలో కానుకలు రావడం ఇదే తొలిసారి అని అధికారులు అంటున్నారు.



ఇదిలా ఉంటే ప్రస్తుతం ఇంకా లెక్కింపు కొనసాగుతోంది. బంగారం, వెండి వస్తువులు, హుండీల నుంచి సేకరించిన వివిధ వస్తువులను తూకం వాటి విలువను లెక్కకట్టనున్నారు. చిత్తోర్‌గఢ్ నుంచి 40 కిలోమీటర్ల దూరంలో చిత్తోర్‌గఢ్-ఉదయ్‌పూర్ హైవేపై ఉన్న ఆలయం వైష్ణవ భక్తులకు కీలకమైన పుణ్యక్షేత్రం. సంవత్సరాలుగా ఈ ఆలయం అత్యంత గౌరవనీయమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా మారింది. స్థానిక విశ్వాసాల ప్రకారం ప్రఖ్యాత హిందూ కవయిత్రి మరియు ఆధ్యాత్మికవేత్త మీరాబాయి కూడా ఈ ఆలయంలో ప్రార్థనలు చేసినట్లుగా చెబుతుంటారు.

# యువకులు గంజాయి అమ్మకాలు..

**శాసనసభ / హైదరాబాద్ :** కార్వాన్ టోలీ మజీద్ ప్రాంతంలో ఒక ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుపతున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీస్‌లు,ఎస్టీఎఫ్ టీం సభ్యులు తనిఖీలు నిర్వహించా రు.శుక్రవారం జరిపిన దాడుల్లో అలీంఖాన్ అనే వ్యక్తి ఇంట్లో నలుగురు యువకులు గంజాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నారు.నలుగురి వద్ద 2.1 కేజీల గంజాయిని లభించింది. వారు గంజాయిని అమ్మకాలకు తీసుక వెళ్లె నాలుగు బైకులను, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి, బైకుల, సెల్ ఫోన్ల విలువ రూ. 3 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.ఈ కేసులోతోమ్మిది మంది నిందితులపై కేసు నమో చేశారు.నలుగురిని అరెస్టు చేశారు.గంజాయి అమ్మకాల తో పట్టు బడిన నిందితుల్లో ఎండి సలీం



ఖాన్, ఎండి ఇంతియాస్ ఖాన్, వంశీకృష్ణ, సోనులను అరెస్టు చేశారు. మిగిలిన ఐదుగురు అమర్, సల్మాన్, నరేందర్, తుజ్లా సింగ్, కృష్ణ కుమార్‌లు పరారీలో ఉన్నారని ఎక్సైజ్ సూపరిండెంట్, ఎస్టిఎఫ్ టీం లీడర్ నంద్యాల అంజి రెడ్డి తెలిపారు. వీరితోపాటు 31 మంది వినియోగదారుల పేర్లను కూడ కేసులో చేర్చారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌లో ధూల్‌పేట్ సీఐ మధ్నాబాబు, గోపాల్, ఎస్టీఎఫ్ ఎస్సైలు లలిత, భాస్కర్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, అజీమ్, శ్రీధర్, కానిస్టేబుళ్లు ప్రకాష్, వికాస్‌లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## పోలీసు పేరు వినిపిస్తే చాలు.. నేరగాళ్లు భయపడేలా ఉండాలి

ఈ సందర్భంగా కార్యక్రమంలోని ఎస్డీఆర్ఎఫ్ లోగోను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తెలంగాణకు రావాలంటే డ్రగ్స్ రవాణాదారులు భయపడాలని సీఎం రేవంత్ ఉద్ఘాటించారు. డ్రగ్స్ విషవలయం గురించి పాఠశాలలు, కళాశాలల్లో చెప్పాలని సూచించారు. ప్రత్యేక శిక్షణ తీసుకున్న వారితో విద్యార్థులకు పాఠాలు చెప్పాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు గురించి పాఠశాల యాజమాన్యాలకు బాధ్యత ఉండాలని పేర్కొన్నారు.'నేరగాళ్ల హోదా చూసి పోలీసులు వెనక్కి తగ్గవద్దు. వాళ్లకు ప్రొటోకాల్ వర్తించదని పోలీసులు గ్రహించాలి. పోలీసులు తమ సమస్యలను ఉన్నతాధికారులకు చెప్పాలి'.ట్రాన్స్‌జెండర్ల కు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు:విద్యాసంస్థల యాజమాన్యాల తో కమిషనర్లు సదస్సులు నిర్వహించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి కేసులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి 6 నెలల్లోగా తీర్పులు వచ్చేలా చూస్తామని వెల్లడించారు.హైదరాబాద్‌లో చెరువులు,నాలాలు రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన ని స్పష్టం చేశారు.ట్రాన్స్‌జెండర్ల సమస్యలను మానవీయ కోణంలో చూస్తామని, వారిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమిస్తున్నామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో 14 వేల మంది హోంగార్డులు ఉన్నారని, వారికి రోజుకు రూ.వెయ్యి వేతనం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీక్లీ పరేడ్ అలవెన్స్ రూ.200 చేస్తామని తెలిపారు. మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. హోంగార్డులకు మెరుగైన వైద్యసాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తామని, ఇప్పటికే యంగ్ఇండియా పోలీసు స్కూలుకు 50 ఎకరాలు కేటాయించామని గుర్తుచేశారు. హోంగార్డు నుంచి డీజీపీ వరకు ఏ అధికారి పిల్లలైనా ప్రవేశం పొందవచ్చని తెలిపారు.కొందరు పోలీసుల తీరుతో అందరికీ చెడ్డపేరు : రాష్ట్రంలో మొత్తం 94 వేలమంది పోలీసులు ఉన్నారని, ఎక్కడ తీవ్రవాద కార్యకలాపాలు జరిగినా మనవాళ్ల(పోలీసులు)సాయం తీసుకుంటున్నారు సీఎం రేవంత్ తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది భావోద్వేగం, ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచే బాధ్యత అని వ్యాఖ్యానించారు. బాధితుల పట్ల పోలీసులు మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరగాళ్లు, కబ్జారాయుళ్లకు అండగా ఉండటం కాదని హితవు పలికారు. కొందరు పోలీసుల తీరు వల్ల అందరికీ చెడ్డపేరు తెస్తోందని పేర్కొన్నారు. పేదలు, సామాన్యులు, బాధితులకు పోలీసులు అండగా ఉండాలని స్పష్టం చేశారు. మరోవైపు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం రెండు వేల మంది సిబ్బందితో ఏర్పాటైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్‌కు రూ.35.03 కోట్లు మంజూరూ చేసింది. విపత్తు సమయంలో బాధితుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేసింది.

## కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదు..అంబేద్కర్‌ని

తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహానీయున్ని నిర్భంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు.దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు.ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# ఈ నెల 8వ తేదీన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు.

## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారు

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు.ప్రజలకు ఏం మంచి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

## కేసీఆర్,కిషన్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

# ఓట్లు, సీట్లు కారణంగానే పలు రాష్ట్రాలు అభివృద్ధి చెందలేదు

ఈశాన్య రాష్ట్రాల్లో ఓట్లు, సీట్లు తక్కువగా ఉండటంతో గత పాలకులు అభివృద్ధిపై దృష్టిపెట్టలేదని దుయ్యబట్టారు. రాబోయే రోజులన్నీ.. తూర్పు, ఈశాన్య రాష్ట్రాలదేనని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు లాగానే గౌహతి, షిల్లాంగ్, ఇంఫాల్, ఇటానగర్, ఐజ్వాల్ వంటి ప్రాంతాలు వృద్ధికి కొత్త వెలుగులు నింపుతాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఢిల్లీ.. ఈశాన్య ప్రాంత ప్రజల మనస్సులకు దూరమనే భావనను తగ్గించేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైనప్పట్నుంచి ప్రయత్నించామన్నారు. ఈ దశాబ్ద కాలంలో కేంద్రమంత్రులు 700 సార్లు ఇక్కడ పర్యటించారని, ప్రజల మనోభావాలు, ఆర్థిక వ్యవస్థ, జీవావరణంతో ఈశాన్య ప్రాంతాలను అనుసంధానం చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అష్టలక్ష్మీ మహోత్సవాలు డిసెంబర్ 6 నుంచి 8 వరకు జరుగుతాయన్నారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్, మిజోరం, త్రిపుర మరియు సిక్కిం, ఈశాన్య రాష్ట్రాలలోని ఎనిమిది రాష్ట్రాల అందం, వైవిధ్యం మరియు వాగ్దానాన్ని ప్రదర్శించడం లక్ష్యం అన్నారు. అందరినీ అష్టలక్ష్మీ మహోత్సవాలు కలిపాయని వెల్లడించారు.

## రేవంత్.. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దం.. అరెస్టులు, నిర్బంధాలపై హరీశ్‌రావు ఫైర్

నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ధ్వజమెత్తారు.మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని చెప్పారు. అదుపులోకి తీసుకున్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# హరీష్ రావు, కవిత హౌస్ అరెస్ట్..!!

ఉదయం నుంచే హైదరాబాద్‌లో మాజీ మంత్రి టీ హరీష్ రావు, శాసన మండలి సభ్యురాలు కవిత ఇళ్ల వద్ద మోహరించారు. వారిద్దరినీ గృహ నిర్బంధంలో ఉంచారు.దీనిపై హరీష్ రావు స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకంటూ ప్రశ్నించారు.ఇది నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమంటూ మండిపడ్డారు. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించారంటూ ధ్వజమెత్తారు. అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని విమర్శించారు.

## అడ్డగోలుగా మాట్లాడటమే భారాస నేతలు పనిగా పెట్టుకున్నారు: భట్టి

త్వరలోనే కొత్త విద్యుత్ విధానం ప్రకటిస్తాం. అందరూ వద్దంటున్నా.. భారాస ప్రభుత్వం భద్రాద్రి విద్యుత్ ప్రాజెక్టు కట్టింది. కేంద్రం జాప్యం వల్ల భద్రాద్రి ప్రాజెక్టుపై 42శాతం అదనపు భారం పెరిగింది. ప్రాజెక్టుపై పెరిగే ధరలన్నీ కలిపి అంతిమంగా ప్రజలపై భారం వేశారు. విద్యుత్ రంగం గురించి చాలా దుష్ప్రచారం చేశారు. మీరు చేసిన తప్పుడు ప్రచారాన్ని మేం సమర్థంగా తిప్పికొట్టాం. విద్యుత్ విషయంలో సమగ్ర వివరాలను ప్రజలముందుంచాం. గతేడాదికంటే విద్యుత్ డిమాండ్ పెరిగినా నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం. మేం వచ్చాక విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు గుర్తించాం. ఉత్పత్తి కేంద్రాల సమాచారం అంతా ప్రజలకు చెప్పాం. థర్మల్ ఎనర్జీ వల్ల కాలుష్యం విపరీతంగా పెరుగుతోంది" అని భట్టి విక్రమార్క వివరించారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918